నవభూమి
www.navabhoomi.in
5 హైదరాబాద్
సోమవారం
25 ఆగస్టు 2025

# స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సమాయత్తం కావాలి



**కల్వకుర్తి,ఆగస్టు 24,నవభూమిన్యూస్:**-తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి నేపథ్యంలో కల్వకుర్తి బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు.ఆదివారం కడ్తాల్ మండల కేంద్రం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు,కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని, బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, సమన్వయంతో అందరూ పనిచేసి కల్వకుర్తి నియోజకవర్గంలో స్థానిక సంస్థలలో విజయ దంకా మోగించాలని అన్నారు.గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక పాలన అస్తవ్యస్తమైందని,ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులకు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అదే క్రమంలో సోమవారం రోజున జైపాల్ యాదవ్ పుట్టినరోజును పురస్కరించుకొని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి(%వాచీ% రెడ్డి) ముందస్తుగా స్థానిక నేతలతో కలిసి జైపాల్ యాదవ్ ను శాలువాలతో సత్కరించి,మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ ఎంపీటీసీలు లచ్చిరాం నాయక్, మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్ నాయక్,మాజీ సర్పంచ్ కృష్ణయ్య, రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, ఎల్ల గౌడ్, బిక్షపతి, తలకొండపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్, చెల్లంపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, సీనియర్ నాయకులు పంత్యా నాయక్, గంప శ్రీనివాస్ గుప్తా, వెంకటయ్య గౌడ్, బాబా, గుర్క శ్రీకాంత్,నాగార్జున, చెన్నయ్య, యాదయ్య, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో వార్డులోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 24:** నాలుగో వార్డులోని నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు పట్టణ కన్వీనర్ వద్దేపల్లి యాదగిరి డిమాండ్ చేశారు.పురపాలక కేంద్రంలో శనివారం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాలుగో వార్డ్ లో నెలకొన్న సమస్యలపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో తిరుగుతూ నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం వార్డు ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో పోచంపల్లి , భీమనపల్లి వెళ్లే దారి పూర్తిగా గుంతలమయం వెళ్లి వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీధి స్తంభాలకు లైట్లు పోవడంతో రాత్రుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే వీధిలైట్లను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా వరద నీరు విపరీతంగా ప్రవహించడంతో డ్రైనేజీలో కలవడంతో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని మురుగునూరు పూర్తిగా బయటకి ప్రవహిస్తుందని దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు నాయకులు బుగ్గ లక్ష్మయ్య, పోతగల రామచంద్రం, నల్ల బాలయ్య, జోగు వెంకటమ్మ, నల్ల ఆండాలు, సిర్పంగి బుగ్గ రాములు, బాలరాజు, నరేష్ తదితరులు ఉన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ అమిత్‌ను సత్కరించిన వైటిపిఎస్‌లో ఉద్యోగాలు పొందిన భూ నిర్వాసితులు



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 24:-** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ దామరచర్ల వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపిఎస్) నిర్మాణములో భూమి, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు 335 మందికి ఉద్యోగ నియామక పత్రాలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ అందించగా ఉద్యోగాలు పొందిన లబ్ధిదారులు ప్రత్యేకంగా ఆదివారం నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్-కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ను కలిసి పుష్పగుచ్ఛాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. సబ్-కలెక్టర్ నిరంతర కృషి, ప్రత్యేక చొరవ కారణంగా ఇది సాధ్యమైనదని వారందరూ సంతృప్తిని వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, ఇంతకు ముందు ఎప్పుడూ ఏ ఒక్క ప్రాజెక్ట్ ద్వారా కూడా బాధిత కుటుంబాలకు ఇన్ని ఉద్యోగాలు కల్పించబడలేదు, ఇది తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి కావడం విశేషం.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షులు ధనియాకుల వెంకటేశ్వర్లు

**పెన్ పహాడ్ ప్రతినిధి, ఆగస్టు 24 (నవభూమి):** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దనియాకుల వెంకటేశ్వర్లు అన్నారు . ఆదివారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఇటివల నూతనంగా ఏర్పడిన మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా వివిధ దినపత్రికలల్లో పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇల్లులు నిర్మించాలన్నారు. జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించుటకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు ఇచ్చి ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో రిజర్వేషన్ కల్పించి ఉచిత విద్యను అందించాలన్నారు. వివిధ సందర్భాలలో జర్నలిస్టులపై దాడులు దౌర్జన్యాలు రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్నాయని, జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు ఒగ్గు సోమయ్య , ఉపాధ్యక్షులు బెల్లంకొండ వీరస్వామి, కోశాధికారి నీలకంఠం జయరాం, సహాయ కార్యదర్శి మీసాల నాగయ్య, సంయుక్త కార్యదర్శి ఎస్కే సయ్యద్, గౌరవ సలహాదారులు చలిగంటి పుల్లయ్య, చట్టు వెంకటేశ్వర్లు, నల్లగంతుల సైదులు, కోడిదల రాజబాబు, కీర్తి ఎలమంచయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాలకూరి రవి, తుమ్మ కొమ్మ సంజయ్, గంగారపు హరికృష్ణ, నన్నెపంగా నవీన్, కట్టెల విజయ్ కుమార్, కత్తి ఉపేందర్, మామిడి సైదులు, నీలకంఠం సైదులు, గుమ్మిడెల్లి సాగర్ రెడ్డి, సుంకరబోయిన సతీష్, మచ్చ మహేష్, తథితరులు పాల్గొన్నారు.



## ఐలాపురం విద్యుత్ సమస్యలు..

# గ్రామ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశ్వర్లు
- మండల కార్యదర్శి రవినాయక్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 24:-** మిర్యాలగూడ మండలం ఐలపురం గ్రామంలో ప్రజా సమస్యలపై ఆదివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక సమస్యలు ప్రజలు సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామంలోని ప్రధాన సెంటర్‌లో ఉన్న విద్యుత్ పోల్, ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు, చెట్లు మొలవడంతో ఎర్త్ వచ్చి దారికి తగులుతున్నందున, అక్కడి ప్రజలకు కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఏర్పడింది. ఇది చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశం కావడంతో పాటు, ఎక్కువమంది రద్దీగా తిరిగే ప్రాంతం కూడా కావడంతో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే విద్యుత్ అధికారులు ఐలాపురం గ్రామానికి వచ్చి, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న చెట్లను తొలగించి, ఎర్త్ సమస్యను పరిష్కరించి, ప్రజలకు కరెంట్ షాక్ రాకుండా తగిన మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.సిపిఎం మండల కార్యదర్శి ఎం.రవినాయక్ మాట్లాడుతూ అదే విదంగా గ్రామంలో మరో తీవ్రమైన సమస్య డ్రైనేజీ పైకప్పు కూలిపోవడం. చీకట్లో చిన్నపిల్లలు, పెద్దలు, వృద్ధులు డ్రైనేజీలో పడిపోతూ గాయాలకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురికి గాయాలయ్యాయని కాళ్లు చేతులు విరిగే ప్రమాదం తలెత్తె అవకాశం లేకపోలేదని ఇది అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడే కర్తవ్యం అధికారులదేనన్నారు. డ్రైనేజీపై కూలిపోయిన పైకప్పును వెంటనే పునరుద్ధరించి, రంధ్రాలను పూడ్చి, ప్రజలకు భద్రత కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదన్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు హనుమానాయక్, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి కృష్ణానాయక్, రూప్లానాయక్, సాయన్న, శ్రీనునాయక్, రవీందర్, భజననాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికులకు,గ్రామస్తులకు అందుబాటులో

# ఉన్న బ్యాంకును మార్చడంలో మతాలబ్ ఏమిటో ?

- ఒక పేరు మీద ఉన్న రెండు బ్యాంకులు పక్కపక్కనే
- ఇది అధికారుల తెలివికి నిదర్శనం?



**రామగిరి, ఆగస్టు 24 నవభూమి న్యూస్:** సెంటినరీ కాలనీ సీ-2 క్వార్టర్లలో 30 ఏళ్లుగా ఉన్న యూనియన్ బ్యాంక్ (ఆంధ్ర బ్యాంక్)ను త్వరలో తరలిస్తున్నారు. ఈ బ్యాంకును ప్రైవేట్ ఇంటిలోకి మార్చడానికి అగ్రిమెంట్ జరిగినట్టు తెలిసింది. సింగరేణి సంస్థ ఉద్యోగుల కొరకు మొదట ఈ బ్యాంకును రత్నాపూర్ గ్రామంలో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. కానీ ఇక్కడ బ్యాంకు ను నక్సలైట్లు పేల్చివేశారు. దీంతో సెంటినరీ కాలనీలోని సీ-2 క్వార్టర్ లోకి ఈ బ్యాంకును మార్చడం జరిగింది. కాగా ఈ క్వార్టర్ కు మరమ్మత్తులు లేవనే కారణంతో బ్యాంకును వేరే ప్రాంతంలోకి మార్చుతున్నారు. ఇదే కాలనీలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్. బీ.ఐ) బ్యాంక్ ఏన్.సి క్వార్టర్లలో ఉండగా అక్కడ మరమ్మత్తులు ఎలా జరుగుతున్నాయో? ఆ బ్యాంకు ను ఎందుకు మార్చడం లేదో? తెలుసుకునే ప్రయత్నం యూనియన్ బ్యాంక్ అధికారులు తెలుసుకోనకపోవడం గమన్హ రం. ఇక బేగంపేట గ్రామంలో ఉండవలసిన యూనియన్ బ్యాంక్ రత్నాపూర్ గ్రామ ప్రధాన రహదారిపై ఉంది. రత్నాపూర్ బ్యాంకును బేగంపేట బ్యాంకుకు దగ్గరగా వేరే బిల్డింగ్ లోకి మార్చుతున్న అధికారులకు, బేగంపేట బ్యాంకును బేగంపేటకు మార్చే ఆలోచన రాకపోవడం శోచనీయం. బేగంపేటలో నక్సల్స్ బ్యాంకును పేల్చివేశారనే నెపంతో రత్నాపూర్ కు మార్చగా, ఇప్పుడు నక్సల్స్ లేరు కదా అని ఆలోచన బ్యాంకు అధికారులకు ఎందుకు రావడం లేదు. బేగంపేట, రత్నాపూర్ రెండు బ్యాంకులను దగ్గర దగ్గరలో పెట్టడంలో మతలాభు ఏమిటో ఎవ్వరికి అర్థం కావడం లేదు. ఈ బ్యాంకుల విషయంపై అనేకమార్లు రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సింగరేణి సంస్థతో మాట్లాడి కార్మికులకు, రత్నాపూర్ వాసులకు అనువుగా ఉన్న సీ-2 క్వాటర్ ను మరమ్మత్తులు చేసి ఇక్కడే ఉంచాలని కోరడం జరిగింది. లేదా వేరే క్వాటర్ ను తీసుకొని ఆ క్వాటర్ లో బ్యాంక్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కానీ బేగంపేట బ్యాంకును రత్నాపూర్ లో ఉంచి, రత్నాపూర్ బ్యాంకును వేరే ప్రాంతానికి మార్చడం వెనుక కొందరు అధికారులు అతి ఉత్సాహం చూపుతున్నారని ఆరోపణలు వెలబడుతున్నాయి.
వినియోగదారులకు బ్యాంకు అణువుగా ఉండే విధంగా వ్యవహరించవలసిన బ్యాంకు అధికారుల చర్యలపై ప్రజలు మండిపడుతున్నారు. కిలోమీటర్ దూరంలోపు రెండు బ్యాంక్ లు ఏర్పాటు చేయబోమని గతంలో ఒక అధికారిని తెలియజేసి, ఈ విధంగా మరల బ్యాంకును మార్చడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా హైదరాబాదులో ఉండే ఉన్నతాధికారులు స్థానిక అధికారుల చర్యలపై విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు.

## మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులు ఇందిరమ్మ ఇళ్లకు

# శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి







**వీపనగండ్ల, ఆగస్టు 25 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,ఇందుకోసం ప్రజలక వీపనగండ్ల మండల కేంద్రంలో పర్యటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తో కలిసి వీపనగండ్ల మండల కేంద్రం నుంచి బెక్కం గ్రామానికి రూ. 3.90 కోట్లతో నిర్మించనున్న బీటీ రహదారికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,,, వీపనగండ్ల మండల కేంద్రం నుంచి బెక్కం వరకు నిర్మించనున్న బీటీ రహదారిని నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపడమే లక్ష్యమని తెలిపారు.గతంలో తాను పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నియోజిక వర్గం లో రూ. 300 కోట్లతో సిసి రహదారులు, రూ. 600 కోట్లతో బీటీ రహదారులు నిర్మించే అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన సహకారం ఉంటుందని చెప్పారు. మండల పరిధిలో నాలుగు ఎకరాల భూమిలో క్రీడల కోసం స్టేడియాన్ని ఏర్పాటు చేయించేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేద మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి పథకం కింద మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన కుట్టు మిషన్లను 19 మంది మైనారిటీ నిరుపేద మహిళా లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. వాటిని సద్వినియోగం చేసుకొని, ఉపాధి పొందాలని వారికి సూచించారు. మహిళలు స్వతంత్రంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం చాలా ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ఎలక్ట్రికల్ ఆర్టీసీ బస్సుల యాజమాన్యం బాధ్యత ఇవ్వడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ముందుకు రాణించాలని సూచించారు.మండల కేంద్రంలో అలివేల,బొల్లారం గ్రామ పరిధిలో మంజుల,రాధా అనే లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు మంత్రి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ప్రభుత్వం నుంచి విడతల వారీగా రూ.5 లక్షలు మంజూరు చేస్తుందని, ఇందుకోసం ఎవరికీ ఒక రూపాయి లబ్ధిదారులు చెల్లించవలసిన అవసరం లేదని మంత్రి లబ్ధిదారులకు సూచించారు.ఇల్లు లేని అత్యంత నిరుపేదలకే ఇందిరమ్మ ఇంటి లబ్ధి చేకూరాలని,అనర్హులకు ఇందిరమ్మ ఇంటి లబ్ధి చేయవద్దని అధికారులకు సూచించారు.అదేవిధంగా నిర్మాణ పనులు ప్రారంభించిన వారికి వెనువెంటనే బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స కోసం బొల్లారం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు.బొల్లారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరి గోడ నిర్మాణం కోసం రూ. 5 లక్షలతో చేపట్టిన పనులకు మంత్రి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల తహసిల్దార్ వరలక్ష్మి,ఎంపీడీవో శ్రీనివాస్, జిల్లా వైద్య నోడల్ అధికారి వంశీకృష్ణ, ఆయుష్ వైద్యులు డాక్టర్ హేమ వర్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, నక్క విష్ణు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ చైర్మన్ ఎస్ రవీందర్ రెడ్డి, వల్లభాపురం నారాయణరెడ్డి, బొల్లారం సుదర్శన్ రెడ్డి భరత్ రెడ్డి, కావలి మహేష్, బసవరాజ్ గౌడ్, గోపి, రాజు, వెంకట రాజయ్య, ఎండి అఖిల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో పనుల జాతరలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 24:-** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ నెల 25 ఉదయం 8 గంటలకు అడవిదేవులపల్లి మండలం బంగారుకుంట తండా వద్ద నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన,ఉదయం 8:30 గంటలకు అడవిదేవులపల్లి మొల్కచర్ల గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన,ఉదయం 9:30 గంటలకు దామరచర్ల మండలం బెట్టె తండాలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన,ఉదయం 10:30 గంటలకు మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన,ఉదయం 11:30 గంటలకు వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ శంకుస్థాపన, అనంతరం మధ్యాహ్నం 12:30గంటలకు మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ, గ్రామపంచాయతీ బిల్డింగ్స్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం నుండి సోషల్ మీడియాలో జారీ చేసిన ప్రకటనలో తెలిపారు.మిర్యాలగూడ నియోజకవర్గ, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, బ్రదర్స్ పాల్గొనాలని కోరారు.

## సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి భీమ్ భరత్ నివాళి



**చేవెళ్ల, ఆగస్టు 24 నవభూమి:** సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ నివాళి అర్పించారు. ఆదివారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్ లో పార్టీ నేతల సందర్శనార్థం ఉంచిన సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి నివాళిలు అర్పించారు. అనంతరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం ఆయన చేసిన సేవలను భీం భరత్ గుర్తు చేసుకున్నారు. సుధాకర్ రెడ్డి మృతి బాధాకరమన్నారు. మనం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయాం అని అన్నారు. విద్యార్థిదశ నుండి ప్రజల పక్షాన నిలబడి.. ప్రజల కోసం పోరాడారన్నారు. సురవరం రాజకీయ జీవితం నేటి యువతకు ఆదర్శం అని భీం భరత్ పేర్కొన్నారు. సిద్ధాంతపరమైన రాజకీయాలను కడవరకు కొనసాగించిన సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు.

## ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి





**చేవెళ్ల, ఆగస్టు 24, నవభూమి:** ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో షాబాద్ లో ఆదివారం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. పోస్టుకార్డుపై సంతకాలు చేసి సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, రూ.25 వేల పెన్షన్, గృహ నిర్మాణం కోసం రూ.10 లక్షల నగదు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఉద్యమకారులు జక్కని శివకుమార్, సయ్యద్ ముతిన్ గౌస్, వేగం లక్ష్మి, వినోద, సికిందర్ ఇబ్రహీం, బాలరాజు పాల్గొన్నారు.

## రామగిరి ఖిల్లా అధిరోహించిన జిల్లా పంచాయతీ అధికారి

**రామగిరి, ఆగస్టు 24 నవభూమి న్యూస్:**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అతి ప్రసిద్ధిగాంచిన రామగిరి కిలాను పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆదివారం అధిరోహించారు. ఆయన ఖిల పై ఏడు దర్వాజాలు, ఫసరుబాయి, అశ్వా శాల, ఫిరంగిలు, పరిశీలించారు, అనంతరం సీతారాములు సేద తీర్చిన ప్రదేశంలో రాములవారిని దర్శించుకోవడం జరిగిందని వీరబుచ్చయ్య తెలిపారు.రామగిరి ఖిల్లా పై ఆహ్లాదకరంగా ఉందని, చూడ ముచ్చటగా ఉందని పేర్కొన్నారు. ఇది పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం చేసేందుకు ముందుకు వచ్చిందని దీనిలో భాగంగా తన వంతుగా కూడా ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తాము 13 కిలోమీటర్ల పాటు రామగిరి కిలపై వివిధ సుందరమైన ప్రదేశాలను చూడడం జరిగిందని తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట సత్యనారాయణ, అజయ్ కుమార్, మనోహర్ రెడ్డి కొండల్ రెడ్డి, మహేష్, కుమార్, అశోక్, ప్రమోద్, సంతోష్ లు ఉన్నారు.



## శేరిగూడలో దేశ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ శ్రీవారాహి హోమ్స్ ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 24 (నవభూమి ప్రతినిధి):** ప్రముఖ గృహ నిర్మాణ సంస్థ దేశ ఇన్ఫ్రా డెవలపర్స్ మరో నూతన వెంచర్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ సాగర్ రహదారికి ఆనుకొని దేశ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ శ్రీ వారాహి హోమ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ ఇన్ఫ్రా డెవలపర్స్ యజమాని గుత్తుల సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ సాగర్ రహదారిపై ఆహ్లాదకరమైన వాతావరణంలో వెంచర్ ఏర్పాటు చేయడం జరిగిందని, కష్టమర్లకు అందుబాటు ధరల్లో బ్యాంకు లోన్ సదుపాయంతో విల్లాలు కూడా నిర్మించి అందిస్తామని తెలిపారు. హెచ్ఎండీఏ అప్రూవల్‌తోపాటు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వినియోగదారులకు అతి తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండే లొకేషన్‌లో ఈ వెంచర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్లాట్లను కొన్న తర్వాత ఇబ్బందులు పడకూడదని పూర్తిస్థాయిలో వినియోగదారులకు నమ్మకం కలిగించే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి ముందస్తుగానే అన్ని అనుమతులు తీసుకొని వెంచర్ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, నాయకులు పాండు రంగారెడ్డి, కె భూపతి రాజు, సామ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మండల కేంద్రంలో యువకుడు మృతి నివాళులర్పించిన మంత్రి జూపల్లి, మండల కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల, ఆగస్టు 25 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన నల్ల బూతుల మద్దిలేటి ఆదివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు భౌతిక గానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులకు మంత్రి జూపల్లి కృష్ణారావు మనోధైర్యాన్ని కల్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి,భరత్ రెడ్డి, కావలి మహేష్, మాందాపురం రాజు, బసవరాజు గౌడ్,గోపి,బాలపీరు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు నివాళులర్పించారు.

## పద్మశాలి సంఘం వివర్స్ సెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా భైరు భార్గవ్



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 24:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం పద్మశాలి కుటుంబానికి చెందిన,భైరు భార్గవ్ ను పద్మశాలి సంఘం వివర్స్ సెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భైరు భార్గవ్ మాట్లాడుతూ,,తనపై నమ్మకం ఉంచి పద్మశాలి సంఘం వివర్స్ సెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు తన కుల బంధావులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,అందరికి అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

## సేవే లక్ష్యంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్

### అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్





**పాలకుర్తి నవభూమి ఆగస్టు 24:** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వల్మీడీ గ్రామానికి చెందిన,తండ రాములమ్మ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను అమ్మచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,ట్రస్ట్ సభ్యులతో కలిసి ఆదివారం పరామర్శించి,ట్రస్ట్ నుండి 25 కేజీల బియ్యం,కూరగాయలు నిత్యావసరాలు,రాపాక స్వాతి నాగరాజు జన్మదిన సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించినందుకు దాతలు రాపాక స్వాతి నాగరాజులకు ట్రస్ట్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి,ఆగస్టు 24,నవభూమిన్యూస్:-** కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన కోళ్ల పెంటయ్య మరణించడం జరిగింది. విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులుగ్రామ మాజీ సర్పంచ్ కల్పన కృష్ణయ్య మాజీ ఉప సర్పంచ్,కాజా గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,కృష్ణయ్య నాయకులుపర్వతాలు. లాలయ్య గౌడ్ .శివ,రామస్వామి.సాదిక్. తిరుపతయ్య. సాయిలు. ఆంజనేయులు. శ్రీశైలం. బదిగయ్య తదితరులు పాల్గొన్నారు. ఉప్పల వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తాండ్ర గ్రామస్తులు:కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ఉప్పల వెంకటేష్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య,మాజీ ఉప సర్పంచ్ మైబు యాదవ్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాకుబ్ పాషా,రమేష్,లక్ష్మణ్,పరశురాములు,ఈదమయ్య,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.





### ప్రభుత్వ ఐటిఐ ఏటిసీ ఆలేరులో

## వాక్-ఇన్అడ్మిషన్లకు దరఖాస్తులు

**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(24)** ప్రభుత్వ ఐటిఐ ఏటిసి ఆలేరులో వాక్-ఇన్ అడ్మిషన్లకు దరఖాస్తులను కోరుతున్నట్లు ఆలేరు ప్రిన్సిపాల్ కన్వీనర్ బి.హరికృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఉపాధి శిక్షణ శాఖప్రభుత్వ ఐటీఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్,ఆలేరు ఈనెల6 నుంచి28వతేదివరకు నిర్వహించ బడుతున్నాయని తెలిపారు. అర్హతలు10వతరగతి పాస్అయి ఉండాలని, కనీస వయస్సు14 సంవత్సరాలు (01-08-2025 నాటికి)ఉండాలన్నారు. ప్రధాన మార్గదర్శకాలు:వాక్-ఇన్ ద్వారా ప్రవేశం పొందాలంటే ఆన్‌లైన్ దరఖాస్తు తప్పనిసరని తెలిపారు వెబ్‌సైట్: హెచ్టిటిపిఎస్‌బీ//ఐటిఐ. తెలంగాణ.గౌట్.ఇన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొదటి రెండవదశలలో ఇప్పటికేదరఖాస్తు చేసినవారు మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవసరం లేదన్నారు. నేరుగా ఈవాక్-ఇన్ ద్వారా సీట్ల కోసం అర్హులేనన్నారు. కొత్త వారు మాత్రం ప్రతిరోజు ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు అభ్యర్థులు మాఐటిఐ/ఏటీసి ఆలేరు నందు నేరుగా హాజరయి సీట్ పొందవచ్చన్నారు. ఖాళీల వివరాల ౹ప్రతిఉదయంవెబ్‌సైట్లో అప్‌డేట్అవుతాయన్నారు. ఒకసారి కోర్సు/ట్రేడ్‌లోప్రవేశంపొందిన తరువాత మార్పు చేసే అవకాశం ఉండదన్నారు. సీట్ల కేటాయింపు కామన్ మెరిట్ ద్వారా, దరఖాస్తు సమయం ఆధారంగాఉంటుందని తెలిపారు. అన్ని ఒరిజినల్ ధృవ పత్రాలను స్కాన్ చేసి పోర్టల్‌లో అప్‌లోడ్చేయాలి(ఫ్రెష్అభ్యర్థులకు అనితెలిపారు. అడ్మిషన్ షెడ్యూల్:వాక్-ఇన్అడ్మిషన్లు: ఈనెల6నుండి 28వతేదివరకుఅనితెలిపారు. ఆన్‌లైన్ అప్లికేషన్ సమర్పణ 28న చివరి తేదీ 01:00 మధ్యాహ్నం వరకూ అన్నారు ప్రతి రోజు రిపోర్టింగ్ టైం: ఉదయం 11:00 లోపుఅనితెలిపారు. నేటినిరుద్యోగ యువతకు మాతరపున ఇచ్చే సందేశం ఏమంటే :మీరునైపుణ్యం నేర్చుకోని,ఉపాధి పొందండన్నారు ఆత్మగౌరవంపెంపొందించుకోండని మాదగ్గర ఉన్న మంచి ఏటీసీ కోర్సులతో నూతన దిశగా మీభవిష్యత్తునుతీర్చిదిద్దుకోండని తెలిపారు. అందుకోసం ఇప్పుడే మాదగ్గరవాక్-ఇన్ ద్వారా ప్రవేశం పొందండని,నైపుణ్యమే మీఒరిజినల్ ఐడెంటిటీ అని గుర్తించండన్నారు. ఆలేరు నియోజకవర్గ విద్యార్థిని విద్యార్థులు, పరిసర ప్రాంత నిరుద్యోగ యువత ఈచక్కని అవకాశాన్ని వినియోగించుకుని తగిన డాక్యుమెంట్లతో వాక్-ఇన్ అడ్మిషన్లకు హాజరు కావాలని. మరిన్ని వివరాలకోసం ప్రిన్సిపాల్ బి.హరికృష్ణ,సెల్9866843920 ప్రభుత్వ ఐటీఐ-ఏటీసి ఆలేరును సంప్రదించగలరని ప్రిన్సిపాల్ కన్వీనర్,ప్రభుత్వ ఐటీఐ/ఏటిసి ఆలేరుయాదాద్రి భువనగిరి జిల్లా తెలిపారు.

### విద్యానగర్ కాలనీ వాసుల కోసం

## తన సొంత స్థలాన్ని ఉచితంగా ఇస్తాను

### బీజేపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రామ్ భూపాల్ రెడ్డి



**కల్వకుర్తి,ఆగస్టు 23,నవభూమిన్యూస్:-** కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ ఒకటో వార్డులో సి.సి.రోడ్లు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్.మురికి కాల్వ సమస్య లతోసతమతమవుతున్న కాలనీవాసులు ఇట్టి సమస్యను కాలనీ ప్రజలు బిజెపి నాయకులు రామ్ భూపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఒకటో వార్డ్ కాలనీ వారికోసం ఏ సహాయం చేయడానికి అయినా తను సిద్ధంగాఉన్నాననిఇంతకుముందు కల్వకుర్తి చైర్మన్. స్థానిక ఎమ్మెల్యే. కమిషనర్. సమక్షంలో విద్యానగర్ ప్రధాన కాలనీ సమస్య కోసం సుమారు 50 నుండి 60 లక్షలు ఉన్న విలువైన స్థలాన్ని ఇస్తానని మాట ఇచ్చానని ఆ మాట ప్రకారం ఎప్పుడైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికికాలనీలలో వరద నీరు వచ్చి కాలనీ వాళ్లు బయటికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని అలాగే విపరీతమైన అడ్డమైన చెట్లు ఉండడంవల్ల విష కీటకాలకు రావడంతో పాటు విష కీటకాలకు విద్యానగర్ కాలనీ నిలయంగా మారిందని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే అధికారులు స్పందించి తక్షణమే విద్యానగర్ కాలనీ వాసుల సమస్యను పరిష్కరించాలనిఆయనకోరారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మురికి కాలువ లేక వరద నీళ్లు చేరి రెండు మూడు రోజులు ఇంట్లో నుండి బయటికి వెళ్లకుండా నరకం చూసామని స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు సమస్యను పరిష్కరిస్తామని ఇప్పటివరకు కూడా పరిష్కరించలేదని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బీజేపి లిరామ్ భూపాల్ రెడ్డిలి ఎన్నో లక్షల రూపాయల విలువైన స్థలాన్ని కాలనీ ప్రజల కొరకు ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తక్షణమే విద్యానగర్ కాలనీ సమస్యను పరిష్కరించాలని పరిష్కరించకపోతే రాస్తారోకో ధర్నాలుచేయడంజరుగుతుందనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

### సోలార్ స్వచ్ఛమైన ఇంధనం,

## అద్భుతమైన శక్తి వనర్



**జనగామ నవభూమి ప్రతినిధి:** సౌరశక్తివినియోగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గ్రామ పంచాయతీ భవనాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకుఅన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేదిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ భవనాలతో పాటు,ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు ఉన్నత విద్యా సంస్థలభవనాలు ఇలాప్రతీ శాఖకి చెందిన ప్రభుత్వ భవనాలపైన సోలార్ విద్యుత్ ప్లా%శీ%ట్లను ఏర్పాటుచేసేందుకుప్రతిపాధనలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సిన వైశాల్యం, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను. ఇప్పటివరకు మూడు మండలాల నుండి వచ్చాయని మిగతా మండలాల నుండి సంబంధిత అధికారులు రేపటి లోగా నివేదికలనుఇవ్వనున్నారని కలెక్టర్ తెలియజేశారు. ఇటీవల రాష్ట్రఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కవీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలో మొత్తం 1248 ప్రభుత్వ భవనాల్లో సోలార్ ఏర్పాటుకి అంచనా వేశామని. 43.58 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తితో 3,55,480యూనిట్ల విద్యుత్ వినియోగించుకునేల త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. దీని వల్ల దాదాపు నెలకు18 లక్షల రూపాయల కరెంట్బిల్లులు ఆదా అవనుందని అన్నారు. రాష్ట్రంలోనిఅన్నిజిల్లాల్లో కలెక్టరేట్లు ఒకే తరహాలో నిర్మించి నందున వాటిపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్రస్థాయిలోనే డిజైన్ తయారవుతుందన్నారు సోలార్ ప్లాంట్తో పర్యావరణానికి మేలు పునరుత్పాదక శక్తి లభ్యత తక్కువ నిర్వహణ ఖర్చులు,విద్యుత్ బిల్లుల్లో ఆదా, దీర్ఘకాలిక పెట్టుబడిప్రయోజనంఉందన్నారు ప్రభుత్వ భవనాలతో పాటు సౌర శక్తి వినియోగించేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు పన్ను ప్రయోజనాలు వంటి ప్రోత్సాహకాలను అందుకోవాలన్నారు. యూత్అఫ్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ ఇప్పటికే ఎర్రగొల్ల పహాడ్, అజ్మీరా తండా, ఉస్తేపు గూడెం, మణికట్టు గూడెంలో 100 ఇళ్లకు 100 వీధి దీపాలు,జడ్పీ స్కూల్లో 2కె.డబ్ల్యూ సోలార్ప్లాంట్ గ్రామపంచాయతీకి 100 వీధి దీపాలు వాటర్ట్యాంక్కి రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ అలాగే ఓబుళ కేశవపూర్ లో మెయిన్ రోడ్ నుండి ఊరి మొత్తంకి అలాగే స్పెషల్గా ఎస్సి కాలనీ కి 100 వీధి దీపాలు, బాలాజీ గుడికి, వెటర్నరి, రైతువేదిక,పీహెచ్సి,గ్రామపంచాయతీ,హైస్కూల్,ఎస్సి కమ్యూనిటీ హాల్, చర్చ్కి రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసారు. ఇలాగే ప్రజలు ముందుకురావాలని. సౌర శక్తి ప్లాంట్ నిర్మాణంలో ప్రారంభ పెట్టుబడి తప్ప, ఇతర ఖర్చులు ఏవీ ఉండవని..సౌర విద్యుత్ ప్లాంట్ శబ్ద కాలుష్యాన్ని ఉత్పత్తి, వ్యర్థాలను ఉత్పత్తి చేయదని పర్యావరణంకు ఎంతో మేలు చేసే సోలార్ విద్యుత్ప్లాంట్ఏర్పాటుకు మొగ్గు చూపించాలన్నారు. అలాగే కేంద్రప్రభుత్వంద్వారా పిఎంసూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన్ పథకం కింద గృహాలలో రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ప్రాజెక్ట్ కోసం 1కె.డబ్ల్యూ వ్యవస్థకురూ.30,000 సబ్సిడీ, 2 కే.డబ్ల్యూ వ్యవస్థలకు రూ. 60,000 న్ 3 కె.డబ్ల్యూ లేదా అంతకంటే ఎక్కువ వ్యవస్థలకు రూ.78,000సబ్సిడీఇస్తుందని జిల్లాలో ఇప్పటివరకు 230 మంది దరఖాస్తు చేసుకున్నరన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో కార్మికులకు తీరని అన్యాయం

- బిఆర్టియూ తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్జా
- 31న సూర్యాపేటలో సభకు తరలి రావాలి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 24:-** ఆటో రిక్షా కార్మిక సమస్యల పరిష్కారం కొరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 31న ఏర్పాటు చేసే బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు, కార్మికులు ప్రభుత్వానికి మన సమస్యలు తెలిసే విధంగా సభకు భారీగా తరలిరావాలని బిఆర్టియు తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. నాజర్ అలీ మీర్జా కోరారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తానని చెప్పారని తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి ఫ్రీ బస్సు వల్ల నష్టపోయి చనిపోయిన కార్మికులకు 12,000 రూపాయలు ఇస్తామన్న హామీ అమలు చేయలేదన్నారు. జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వానికి తెలిపే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.

## ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు,గుగులోతు.రాములు.నాయక్



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(24)** ఉద్యమకారుల అందరికీ తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరంరాష్ట్ర,జిల్లా మండల నాయకులు సంఘాల నాయకులదరికీ పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తున్నా మని రాములు నాయక్ తెలిపారు ఈనెల 25న నేడు ,(సోమవారం) తేదీన తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బొమ్మ వెంకట్ మహేష్ కుమార్ గౌడ్,జనహిత పాదయాత్ర వర్ధన్న పేటమండలంఇల్లందువ్యవసాయ మార్కెట్నుండి ప్రారంభమవుతున్నది కావున జనగామ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు నాయకురాలదరూ తప్పకుండా నియోజకవర్గ, పార్లమెంటరీ నాయకులు వారి విధిగా పాల్గొని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చాలని కోరుతూ మెమోరాండం ఇవ్వడం జరుగు తుందని ఈకార్యక్రమానికి బారి ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని మనవి చేయుచున్నామని గుగులోతు రాములు నాయక్(దేవ్ సింగ్)జనగామ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల పోరం అధ్యక్షులు కోరుతున్నారు.


## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆంజనేయులు



**కల్వకుర్తి,ఆగస్ట24,నవభూమిన్యూస్:-** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి చెందిన కోళ్ల పెంటయ్య హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న జీడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కెంచ ఆంజనేయులు మృతుడు కోల పెంటయ్య కుటుంబానికిప్రగాఢ సానుభూతిని తెలియజేసి, పెంటయ్య కుటుంబానికి తక్షణసహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కోల పెంటయ్య మృతి బాధాకరమని వారి మృతి తీరనిలోటని వారి కుటుంబానికిప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్టు జీడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె%శీ%చ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మంగ ఎల్లయ్య,కిష్టారెడ్డి, ఎం భాస్కర్,పి శేఖర్ గౌడ్, ఏ శివయ్య,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వయంకృషితో యువత ఎదగాలి దశరథ్ నాయక్

### తరుణ్యా ఎంటర్ప్రైజెస్, పేపర్ ప్లేట్ మేకింగ్ మిషన్ నుప్రారంభించిన దశరథ్ నాయక్



**కల్వకుర్తి,ఆగస్టు 24,నవభూమి:-** యువత స్వయంకృషితో ఎదగాలని రాధాకృష్ణ మెమోరియల్ చాటర్ ట్రస్ట్ చైర్మన్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండలంలోని మక్తమాదారంగ్రామంలో ఆక్వారి శివ నూతనంగా ప్రారంభించిన తరుణ్యా ఎంటర్ప్రైజెస్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంటర్ప్రైజెస్ లో పేపర్ ప్లేట్ మేకింగ్ మిషన్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం నూతన షాప్ ప్రారంభించడానికి వచ్చిన దశరథ్ నాయక్ ను తరుణ్యా ఎంటర్ప్రైజెస్ ప్రోపరేటర్ శివ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి మాజీ సర్పంచ్ సులోచన సాయిలు మాజీ ఉపసర్పంచ్ గణేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాజీ వార్డు సభ్యులు మహేందర్ జలీల్ నాయకులు జంగయ్య ప్రభాకర్ నరసింహ సత్యనారాయణ జెడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ బిక్షపతి,నరేందర్,జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమిద్ద మల్రెడ్డిగండి పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి,ఆగస్టు 24,నవభూమి న్యూస్:-** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం కురుమిద్దగ్రామపంచాయతీలో గల మల్రెడ్డి గండి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. చుట్టుపక్కగ్రామాల ప్రజలకు వర్షం పడిందంటే చాలు రెండు నుంచి మూడు రోజుల వరకుమల్రెడ్డి గండి నుంచి రాకపోకలు బంద్అవుతాయి. వాహనాలు రాకపోకలకు బంధు అయి ఇబ్బందుల గురవుతున్నారన్న విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తక్షణమే అధికారులతో మాట్లాడడం జరిగింది. అనంతరం సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది



నవభూమి
www.navabhoomi.in


## గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి




**సిరిసిల్ల నవభూమి:-** శాంతియుత వాతావరణం లో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్పీమహేష్ బి. గీతే అన్నారు. రానున్న గణేశ్ ఉత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణమండపంలో సిరిసిల్ల సబ్ డివిజన్ లోని గణేశ్ మండపాల నిర్వాహకులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యు లతో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో ఎస్పీ దిశానిర్ధేశం చేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద, నిమర్జనం సమయంలో డీజేలకు అనుమతిలేదన్నారు. ఇప్పటికే డీజే యజమాను లకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. ప్రతిఒక్కరు ఆన్‌లైన్‌లో అనుమ తి తీసుకోవాలన్నారు. గణేశ్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. గణేశ్ ఉత్సవాల్లో నిబంధనలు ఉల్లం ఘిస్తే చర్యలు తప్పవన్నారు. మండపాల పూర్తి బాధ్యత నిర్వా హకులదేనని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాల నిఘా ఉండా లన్నారు. దీంతో ఏ చిన్న సంఘటన జరిగినా గుర్తించే వీలుం టుందన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారితో పాటుగా మండపాల నిర్వా హకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి మండపం వద్ద విధిగా బుక్ పాయింట్ ఏర్పాటుచేస్తామన్నారు. గణేశ్ మం డపాలను తరచుగా పోలీసులు తనిఖీలు చేస్తారన్నారు. మండ పాలను ఇనుప వస్తువులతో ఏర్పాటు చేయకూడదని, విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. గణేశ్ శోభాయాత్రను అర్ధరా త్రి 12గంటల వరకు పూర్తిచేసే బాధ్యతను నిర్వాహకులు తీసుకో వాలన్నారు. ప్రజలకు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్య లు తీసుకుంటామన్నారు. గత ఏడాది శాంతిభద్రతలకు విఘాతం కలి గించినవారిపై కేసులు నమోదుచేశామన్నారు. సమావేశంలో సిరిసిల్ల బాఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాధిర్‌పాష, టౌన్ సీఐ కృష్ణ, ఎస్ఐ శ్రీకాంత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు దూమాల శ్రీకాంత్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు చేపూరి అశోక్, మేర్గు సత్యనారాయణ, అన్నిమండలాల పలు పార్టీల నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సురవరం మృతి తీరని లోటు



**సిరిసిల్ల నవభూమి:-** భార త కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యద ర్శి, మాజీ ఎంపీ సురవ రం సుధాకర్ సుధాకర్ రెడ్డి మృతి దేశంలోని కార్మిక, కర్ష వర్గానికి తీరని లోటని సీపీఐ సిరి సిల్ల పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సురవరం సుధా కర్‌రెడ్డి మృతిపై సీపీఐ నాయకులు సంతాపం తెలి పారు. ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సురవ రం తండ్రి వెంకట్రామిరెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఆయన అడుగు జాడల్లోనే సురవరం సుధాకరెడ్డి నడుస్తూ ఏఐఎస్ ఎఫ్ నుండి సీపీఐ జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదిగాడన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సురవరం అహర్నిశలు కృషి చేశారని, తెలంగాణ ఉద్యమానికి పూర్తి మద్దతును తెలిపి ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ విభజనకు కృషి చేశారన్నారు. జాతీయ నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి మరణం సీపీఐకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు, సోమ నాగరాజు, పండుగ పోషమల్లు, ఆకుల అంజనేయులు, లాల శ్రీను, పండుగ చంద్రయ్య, దయ్యాల అంజయ్య పాల్గొన్నారు.

## మున్నేరు పరివాహక ప్రాంతాలకు అలర్ట్.. మొదటి హెచ్చరిక జారీ అయ్యే అవకాశం



**ఖమ్మం:నవభూమి:-** జిల్లా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఇవాళ(శనివారం) అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.50 అడుగుల మేర ప్రవహిస్తోందని పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ముందస్తు.. సహాయక చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్లలోని ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను ఆదేశించారు.మంత్రి తుమ్మల ఆదేశాలతో అధికార యంత్రాంగం చర్యలు మొదలుపెట్టింది. మున్నేరు పరివాహక ప్రాంతంలోని డివిజన్లో పర్యటిస్తూ.. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తున్నారు అధికారులు. ఖమ్మం వద్ద ఉధృతంగా మున్నేరు ప్రవహిస్తుంది. 15 అడుగుల మేర ప్రవాహం కొనసాగుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. 16 అడుగులకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది. ఈ రాత్రికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలను శాటిలైట్ ద్వారా గుర్తించి ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించింది.

## నల్లమలలో టూరిజం అభివృద్ధి



**మన్ననూర్, నవభూమి:-** ప్రపంచ స్థాయి పర్యాటకులను ఆక ర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నల్లమలలో టూరిజం అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లోని నల్ల మల ప్రాంతాల్లో పలు అభిపనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మండల పరిధిలోని కృష్ణానది తీర ప్రాంతమైన అ మరగిరి ఐలాండ్‌లో సోమశిల గ్రామాల్లో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డితో కలిసి పర్యాటక అభి వృద్ధిలో భాగంగా రూ.68.10 కోట్ల అంచనా వ్యయంతో వెల్‌నెస్, స్పిరిచువల్ రిట్రీట్ ప్రాజెక్టుకు మంత్రి శంకుస్థాపన చేశారు. అమరగిరి గ్రామంలో నుంచి ఏసీ లాంచీలో అమరగిరి ఐలాండ్‌కు చేరుకుని శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడు తూ... త్వరలోనే తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పే ర్కొన్నారు. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సంస్థ సహకారంతో హైదరా బాద్‌కు హెలీ టూరిజం నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు స్ప ష్టం చేశారు. దీని వల్ల తెలంగాణ పర్యాటక రంగం కూడా కొత్త మలుపు తి రుగుతుందని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అమరగిరిలో రూ.45.84 కోట్ల వ్యయంతో అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ నిర్మాణ పను లు రూ.1.60 కోట్లతో సోమశిల వీఐపీ ఘాట్, బోటింగ్ పాయింట్ కోసం ట్రెం చింగ్ పనులకు పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మె ల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి భూమిపూజ చేశారు. విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు మౌలిక వసతుల కల్పనతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించి తద్వారా ఉద్యోగ కల్పనతో పాటు ఆయా ప్రాం తాల్లో మౌలిక వసతులు మెరుగవుతాయని పేర్కొన్నారు. పర్యాటకులను ఐ లాండ్ తీసుకువచ్చేలా ఫ్లోటింగ్ జెట్టి ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు



**సిరిసిల్ల నవభూమి:-** మాదక ద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం మదక ద్రవ్యాలు,డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై ఎస్పీ మహేష్ బిగీతేతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు,మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సి న కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చే యాల్సిన విస్తృత ప్రచారం వంటి పలుఅంశాలపై చర్చించారు. కలె క్టర్ సందీప్‌కుమార్‌ఝా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల కళా శాలలు, పాఠశాలలల్లో డ్రగ్స్ , మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్యఅధికారులతో విద్యార్థులకు అవగహన కార్యక్రమాలను నిర్వ హించాలని తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇప్పటి వరకు 18 అవగా హన కార్యక్రమాలను చేపట్టామన్నారు. విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో ఎక్కడ కూడా టోబాకో, మద్యం విక్రయాలు జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో డ్రగ్స్‌టెస్ట్ నిర్వహిం చేందుకు వీలు గా పోలీసులు, ఎక్సైజ్ శాఖల వద్ద అవసరమైన మేర మూత్ర పరీక్ష ల కిట్లు అందుబాటులో పెట్టామన్నారు. డ్రగ్స్,మాదక ద్రవ్యాల ని యంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించుకుని అమలుచేయాలని కోరా రు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన కల్పిస్తూ వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివార ణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ గంజా యి సాగు జరుగకుండా పక్కా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. గంజాయి సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్నిరకాల సహాయా న్ని రద్దు చేయాలని కలెక్టర్ అదేశించారు. గంజాయి సాగు కేసులలో నిందితులకు శిక్షపడేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా చిన్నపిల్లలకు సిగరేట్,మద్యం అమ్మకుం డా చూడాలని దీనిపై గ్రాపంచాయితీల్లో తీర్మానాలు చేయాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులల్లో స్టాక్ వివరాలను ప్రతి నెలఆ తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సూచించారు. చెడు అల వాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం అలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. జిల్లా ఎస్పీ మహేష్‌బిగీతే మాట్లాడుతూ జిల్లాకు గంజాయి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. డ్రగ్స్ నియంత్రణ కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంలో పనిచేయాలన్నారు. జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మి కులపై నిఘా పెట్టాలన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంక టేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, వ్యవసాయశాఖ జిల్లా అధికారి అఫ్జల్‌బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్‌కుమార్ ము న్సిపల్ కమిషనర్‌లు అన్వేష్, ఖాదర్‌పాషా అధికారులు పాల్గొన్నారు.

## యూరియా కోసం పడిగాపులు



**సిరిసిల్ల నవభూమి:-** నైరుతి నై అంటూ మొఖం చాటేసినా.. అల్పపీడనం వర్షాలు రైతులను మురిపించాయి. ఖరీఫ్ సాగుకు ఊపిరినిచ్చిన వర్షాలతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో వానాకాలం సాగు వ్యవసాయ శాఖ అంచనాలకు చేరువైంది. జిల్లాలో పచ్చని పైర్లు రైతుల్లో ఆశలు పెంచుతుంటే యూరియా రైతులకు తండ్లాటగా మారింది. జిల్లాలో ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య యూరియాగా మారింది. వ్యవసాయ సహకార సంఘాలకు ఎరువులు వస్తున్నాయని తెలియగానే తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లతో రైతులు పడిగాపులు పడుతున్నారు. నిలబడే ఓపిక లేక రైతులు చెప్పులు లైన్లో పెడుతున్నారు. మరోవైపు ఎరువుల కోసం రోడ్డెక్కి ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘాలకు యూరియా రావడంతోనే పోలీసు బందోబస్తు మధ్య పంపిణీ చేస్తున్న తీరు జిల్లాలో కనిపిస్తోంది. రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం యూరియా పంపిణీకి చర్యలు చేపడుతున్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంటల సాగుకు అనుగుణంగా యూరియా తెప్పిస్తున్నామని రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇస్తున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు వ్యవసాయ శాఖ యాక్షన్ ప్లాన్ ప్రకారం యూరియా 25370 మెట్రిక్ టన్నులు అవసరం అవుతుందని అంచనా వేశారు. గంభీరావుపేట మండలానికి 1940 మెట్రిక్ టన్నులు, ఇల్లంతకుంట మండలానికి 3850 మెట్రిక్ టన్నులు, ముస్తాబాద్ మండలానికి 2800 మెట్రిక్ టన్నులు, సిరిసిల్ల మండలానికి 600 మెట్రిక్ టన్నులు, తంగళ్లపల్లికి 2200 మెట్రిక్ టన్నులు, వీర్నపల్లికి 900 మెట్రిక్ టన్నులు. ఎల్లారెడ్డిపేటకు 2400 మెట్రిక్ టన్నులు, బోయినపల్లికి 2500 మెట్రిక్ టన్నులు, చందుర్తికి 2180 మెట్రిక్ టన్నులు, కోనరావుపేటకు 2400 మెట్రిక్ టన్నులు, రుద్రంగికి 1120 మెట్రిక్ టన్నులు, వేములవాడకు 920 మెట్రిక్ టన్నులు, వేములవాడ రూరల్ 1560 మెట్రిక్ టన్నులు అవసరం ఉంటుందని అంచనాలు వేశారు. జిల్లాకు ఇప్పటివరకు యూరియా 13217మెట్రిక్‌లు టన్నులు వచ్చింది. జిల్లాకు ఇంకా రావలసిన యూరియా 12153 మెట్రిక్ టన్నులు ఉంది.రాజన్న సిరిసిల్ల జిల్లాలో వానకాలం సీజన్లో 2,43,773 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. వరి 1,84,860ఎకరాలు, పత్తి 49,760 ఎకరాలు, మొక్కజొన్న 1600 ఎకరాలు, కంది 1155 ఎకరాలు, పెసర 79 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనాలు వేశారు. వ్యవసాయ శాఖ అంచనాలకు అనుగుణంగానే జిల్లాలో ఇప్పటివరకు 2,35,330 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో వరి 1,84,310 ఎకరాలు, పత్తి 46,485 ఎకరాలు, మొక్కజొన్న 3748 ఎకరాలు, పెసర 30 ఎకరాలు, కంది 660 ఎకరాలు ప్రధానంగా సాగు చేశారు. సాగు పనులు చివరికి చేరుకున్న దశలో రైతులను యూరియా కొరత రైతులను ఇబ్బందికి గురిచేస్తోంది.

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



**సిరిసిల్ల నవభూమి:-** జిల్లాలో వినా యక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీ ప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివా రం నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం, మిలాద్‌ఉన్ నబీ పండుగల సందర్భంగా పీస్ కమిటీ సమావేశాన్ని ఎస్పీ మహేష్ బీ గీతేతో కలిసి కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 నుంచి సెప్టెంబర్ 6వ తేదీవరకు జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం కార్యక్రమాలు సిరిసిల్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికా రులను అదేశించారు. వేములవాడ పట్టణంలోసెప్టెంబర్4, సిరిసిల్లలో సెప్టెంబర్ 6న వినాయక నిమజ్జనం జరగాలని, దానికి తగిన విధంగా రెవెన్యూ, నీటిపారుదల, పోలీస్, ఫిషరీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వినాయక మండపా లకు నిమజ్జనం రోజు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగాల ని, నిమజ్జనం పాయింట్ల వద్ద పవర్ జనరేటర్‌లను సిద్ధం చేయానలి సూచించారు. వినాయక నిమజ్జనానికి ప్రణాళికలను రూపొందించుకో వాలని నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసుకోవాలన్నారు. నిమజ్జనం రూట్‌లో అవరసమైన రోడ్డు మర మ్మతుల పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కోరారు. సిరిసిల్ల, వేములవాడప్రాంతాల్లో వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో మూడు చొప్పున క్రేన్లు, పది మంది చొప్పున గజ ఈతగాళ్లను సిద్ధం చేయాల న్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు సిరిసిల్ల పట్టణంలో1, వేములవాడ పట్టణంలో 1 అగ్నిమాపక వాహనాలను ఇతరప్రాంతాలకు టూవీలర్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వినా యక మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తును ఏర్పాటు చే యాలని, వినాయక నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్ట మైన భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేయాలన్నారు. నిమజ్జన ఏర్పాట్లు ప కడ్బందీగా జరగాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహ కారంతో కలిసికట్టుగా పండుగ వాతావరణంలో జరుపుకోవాలని కోరా రు. ఎస్పీ మాట్లాడుతూ విలాద్ ఉన్‌నబీ, వినాయక నిమజ్జనం కలిసి వస్తున్న నేప?థ్యంలో మతసామరస్యం దెబ్బతినకుండా పకడ్బందీ భద్ర త వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో ముస్లిం మతపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## 'సురవరం' మృతి తీరని లోటు

**గద్వాల నవభూమి:-** సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనే యులు అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వామపక్ష భావజాలంతో విద్యార్థి దశ నుంచే సామాజిక రంగంలోకి అడుగేసిన సురవరం, భారత కమ్యూనిస్టు పార్టీలో క్రీయాశీలకంగా పనిచేశారన్నారు. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యద ర్శిగా మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం అంచెలంచెలుగా ఎదిగి పార్టీ జాతీయ కార్యదర్శి గా సేవలందించారన్నారు. చివరి శ్వాస వరకు ప్రజా పోరాటాల్లో భాగస్వామిగా నిలిచిన ఆయ న సేవలు పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయక మన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్ రావు, ఉప్పేరు కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.ప్రజాసంఘాల ఘన నివాళి సురవరం సుధాకర్‌రెడ్డికి ప్రజాసంఘాల నా యకులు శనివారం రాత్రి పట్టణంలోని కృష్ణ వేణి చౌరస్తా వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చిన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు, ఆలూరు ప్రకాష్ గౌడ్, శంకర ప్రభాకర్, ఆంజనేయులు, నరసింహా, కు రువపల్లయ్య, సుభాన్ పాల్గొన్నారు.ఉండవల్లిలో..ఉండవల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి ఎంఈవో రామకృష్ణ ఘనం గా నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడు తూ ఉండవల్లి మండల కేంద్రానికి చెందిన సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితకాలం గ్రా మాభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. కార్యక్ర మంలో హెచ్‌ఎం శ్యామల, శేషన్‌గౌడ్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యక్తి దారుణ హత్య




**వనపర్తి నవభూమి:-** భార్య విడిపోవడానికి కారణమని ఓ వ్యక్తి వృద్ధుడ్ని దారుణ హత్య చేశాడు. భార్య లేక కొడుకులు, బిడ్డలు అందుబాటులో లేక చాలీచాలని జీవితంలో సొంత గ్రామంలో ఉండి బతుకుదెరువు కోసం చిన్నగా గొర్రెల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ సందర్భంలోనే ఆ వ్యక్తి దారుణ హత్యతో ప్రజలను భయాందోళనకు గురిచేసిన ఘటన వనపర్తి జిల్లా పానగల్ మండలంలో చోటు చేసుకుంది. వనపర్తి పట్టణ కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్లో పాన్‌గల్ ఎస్సై శ్రీనివాసులు, సీఐ ఆధ్వర్యంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు వి లేకరుల సమావేశంలో వెల్లడించారు. పాన్‌గల్‌కు చెందిన ఎనుముల కిష్టయ్య (68) అతని భార్య గత పది సంవత్సరాల కిందట మృతి చెందింది. తనకున్న ఒక కుమారుడు ఒక కూతురు బతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. కిష్టయ్య సొంత గ్రామంలో ఉండి గొర్రెల వ్యాపారం చేస్తూ వచ్చిన కమిషన్‌తో జీవనాన్ని కొనసాగిస్తూ ఉండేవాడు. ఈ సందర్భంలో అదే గ్రామానికి చెందిన గంగయ్య అనే వ్యక్తి పరిచయమయ్యాడు. గత కొంతకాలంగా గంగయ్య కిష్టయ్యను అదే సందర్భంలో గంగయ్య తమ్ముడు రాములు కూడా పరిచయమయ్యాడు. రాములు, రాములు భార్య కిష్టయ్యతో సన్నితంగా ఉంటూ సరదాగా ఉండేవారు. గత రెండు సంవత్సరాల భార్య విడిపోయి అత్తగారింటికి వెళ్లింది. లేనిపోనీ మాయమాటలు చెప్పి భార్య విడిపోవడానికి కిష్టయ్యనే కారణం అని కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 20న మద్యం తాగి ఇంటికి వెళ్లాడు.. రాత్రి 11 గంటలు దాటిన తర్వాత అందరూ నిద్రిస్తున్న సమయం లో కృష్ణ ఇంటికి వెళ్లి నిద్రపోతున్న కిష్టయ్య తలపై పక్కనే ఉన్న పప్పుగుత్తితో దాడి చేసి, ఊపిరి ఆడకుండా చేశాడు. మృతి చెందాడని తెలిశాక కొంత నగదును తీసుకొని దాడి చేసిన పప్పుగుత్తిని పక్కనే ఉన్న పైపులైన్లో వేసి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు చుట్టుపక్కల ఉన్న ప్రజలు మృతి చెందిన కిష్టయ్యను చూసి తన కుమారునికి సమాచారం అందించారు. కుమారుడు శివ స్వగ్రామానికి వచ్చి మా నాన్న మృతికి కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పాన్‌గల్ ఎస్ఐ శ్రీనివాసులు, సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఐదు బృందాలుగా ఏర్పడి విచారణ ముమ్మరం చేశారు. అనుమానం ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాన్ని రాములు ఒప్పుకున్నాడు. అతడిని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయ న తెలిపారు.

## రంగనాయకస్వామి గుట్టపై 'అవంతిక-2' షూటింగ్



**జడ్చర్ల, నవభూమి:-** మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మునిసిపాలిటీ పరిధిలోని రంగనాయకస్వామి గుట్టపై శుక్రవారం 'అవంతిక-2' షూటింగ్ సందడి మొదలయ్యింది. కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సి.లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హీరో, దర్శకుడు శ్రీరాజ్‌భల్లా, హీరోయిన్ గీతాంజలిలతో కలిసి రంగనాయకస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయం ముందు ముహూర్తం షాట్‌కు మాజీ మంత్రి క్లాప్ కొట్టి షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల పరిసర ప్రాంతాల్లో షూటింగ్ స్పాట్‌లు అనేకం ఉన్నాయన్నారు. అవంతిక చిత్రబృందం గతంలోనూ ఇక్కడ సినిమా షూటింగ్ చేసిందని తెలిపారు. హీరో, హీరోయిన్లు, జడ్చర్ల వాస్తవ్యుడు, క్రియేటివ్ డైరెక్టర్ ఫణిరాజ్‌గౌడ్‌లు మాట్లాడుతూ కామెడీ హర్రర్ జోనర్‌లో సినిమా ఉంటుందని తెలిపారు. జడ్చర్ల కళాకారులను ప్రోత్సహించేందుకు త్వరలోనే ఆడిషన్లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన వారికి తమ సినిమాలో నటించే అవకాశం కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నటి అనురాధచౌదరి, కెమెరామెన్ రమేశ్, మ్యూజిక్ డైరెక్టర్ రవివర్మ, నటులు దేవరాజ్, కార్తికేయ, రమణాచార్యులు పాల్గొన్నారు. సినిమా బృందానికి శ్రీరంగనాయకస్వామి దేవాలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

## 'ట్రిపుల్ ఐటీ'కి సర్వం సిద్ధం

**మహబూబ్‌నగర్ నవభూమి:-** మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థుల చిరకాల స్వప్నం సాకారం అవుతోంది. కార్పొరేషన్ పరిధిలోని వీరన్నఫేట సమీపంలో ఉన్న రెడ్డి హాస్టల్ భవనంలో, బాసర క్యాంపస్ తరహాలో రాష్ట్రంలోనే రెండవ ట్రిపుల్ ఐటీ కళాశాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు ఎప్పటికే దరఖాస్తు చేసుకోగా, పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా 210 మందిని ఎంపిక చేశారు. వీరందరూ ఆయా కోర్సుల్లో ఆరేళ్ల పాటు విద్యాభ్యాసం చేయనున్నారు. అందులో రెండేళ్ల పాటు ఇంటర్మీడియట్ (పీయూసీ-1) నాలుగేళ్లు ఐటీ కోర్సుల్లో (పీయూసీ-2) శిక్షణ పొందనున్నారు. పీయుసీ 1 పూర్తి చేసుకున్న తర్వాత విద్యార్థుల ప్రతిభ ఆధారంగా సీఎస్ఈ, ఏఐఎంల్, డాటా సైన్స్ కోర్సుల్లో సీట్లు కేటాయిస్తారు. అందులో విద్యార్థులకు వారికి నచ్చిన విభాగాలను ఎంపిక చేసుకొనే అవకాశం ఉంటుంది. ఒక్కో కోర్సుల్లో 60 సీట్లు ఉండగా, ఈడబ్ల్యూఎస్, స్పోర్ట్స్, పీహెచ్‌సీ తదితర కోటాల కింద మరో 10 సీట్లు అదనంగా ఉంటాయి. మొత్తం మూడు కోర్సులో 210 సీట్లను భర్తీ చేశారు. ఎంపికైన విద్యార్థులు గురువారమే కళాశాలకు వచ్చి రిపోర్ట్ చేయాల్సి ఉండింది. కానీ వారం రోజుల కురుస్తున్న వర్షాల కారణంగా వాయిదా పడింది. వచ్చే వారంలో తరగతులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు కళాశాల పర్యవేక్షకుడిగా వచ్చిన డాక్టర్ శ్రవణ్‌కుమార్ తెలిపారు.తాత్కాలిక భవనంలో తరగతులు ట్రిపుల్ ఐటీ కళాశాలకు శాశ్వత భవనం కోసం జిల్లా కేంద్ర సమీపంలోని దివిటిపల్లి, జడ్చర్ల, మల్లబోయినపల్లి పరిధిలో జాతీయ రహదారికి అనుకొని ఉన్న 43 ఎకరాల భూమిని కేటాయించారు.